RNI NO.TELTEL/2023/90455

TV 4 తెలుగు

రిపోర్టర్లు కావలెను
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్
7382966665
7382566600

# మన ప్రజాప్రతినిధి
దినపత్రిక


ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి: 2 సంచిక : 101 సోమవారం ఫిబ్రవరి2 2025, పేజీలు - 4 వేల:2/-

https://epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM: TELANGANA /ANDHRAPRADESH

## పి సి సి అధ్యక్షుడు మహేష్ గౌడ్ ను కలిసిన సాదుల పవన్ కుమార్




మనప్రజాప్రతినిధి//హైదరాబాద్:పి సి సి అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ పి సి సి అధ్యక్షుడు మహేష్ కుమార్ ని కలిసిన సిద్దిపేట జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సాదుల పవన్ కుమార్.తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటి అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ గారిని హైదరాబాద్ లో మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించిన. రాష్ట్ర యూత్ కాంగ్రెస్ నేత పూజల గోపికృష్ణ, జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కర్యదర్శి సాదుల.పవన్ కుమార్ మరియు సిద్దిపేట యూత్ కాంగ్రెస్ కమిటి సభ్యులు.ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ పార్టీలో కష్ట పడ్డ ప్రతి కార్యకర్తలు గుర్తింపు ఉంటుంది అని ఎవరూ ఆదర్యపడరాదు అని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను గడప గడప కు తీసుకెళ్లి వివరించాలి అన్నారు.అందరూ ఏకతాటిపై ఉండి పని చేయాలి అని చెప్పారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ అధ్యక్షుడు వాహబ్.మండల అధ్యక్షుడు కరుణాకర్.జిల్లా యన్ యస్ యు ఐ వర్కింగ్ ప్రెసిడెంట్ రసోత్.అజ్మత్.పయ్యావుల సందీప్. సాదుల .సాయి ప్రతాప్.బబ్బు. అరవింద్.నరేష్.అసిఫ్.తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్ లో తెలంగాణ పై వివక్ష చూపి నిధుల కేటాయింపు లో మొండిచేయి

మన ప్రజాప్రతినిధి//సిద్దిపేట:కేంద్ర బిజెపి ప్రభుత్వం బడ్జెట్ లో తెలంగాణ ప్రభుత్వంపై పక్షపాతం చూపించిందని సిద్దిపేట జిల్లా యూత్ కాంగ్రెస్ సెక్రటరీ ఎర్రబోలు రాజిరెడ్డి అన్నారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారాం ప్రవేశపెట్టిన బడ్జెట్లో రాష్ట్రానికి బడ్జెట్లో నిధులు కేటాయించకపోతే తెలంగాణలోని ఒక్క ప్రాజెక్టులకు బడ్జెట్లో కేటాయింపులు లేవు పబ్లిక్ సెక్టార్ స్థానంలో ఉపాది కల్పన కోసం చిన్న తరహా మధ్య తరహా పరిశ్రమలకు ప్రోత్సాహం ఇవ్వాలని ఆయన కోరారు.. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల సంక్షేమానికి కేంద్ర బడ్జెట్లో ప్రాదాన్యత ఇవ్వలేదని ఆరోపించారు. విద్యా ఉపాది అవకాశాలతోనే పేదరికం రూపుమాపవచ్చు కానీ వాటికి బడ్జెట్లో ప్రాధాన్యత ఇవ్వలేదని అన్నారు..

కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు అన్ని రంగాల్లో అన్యాయం చేయడం జరిగిందన్నారు. వ్యవసాయ రంగాల రైతులపై కేంద్ర ప్రభుత్వం మొసలి కన్నీరు కారుస్తుందని ఎద్దేవా చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 50 లక్షల కోట్ల బడ్జెట్ను పెట్టారు తెలంగాణ ప్రజలు కోరుకున్నట్లు బడ్జెట్లో కేటా యింపులు లేకపోవడం తెలంగాణ ప్రజలకు నిరాశ కలిగించిందని తెలంగాణ నుండి ప్రజలు కట్టే పనులు ఏడాదికి లక్ష కోట్ల పన్నులు కడుతున్నారని అన్నారు. తెలుగు రాష్ట్రాల ఆడబిడ్డ ప్రత్యేక బడ్జెట్ కేటాయించకపోవడం ఒక ప్రశ్నగా మిగిలిపోయిందని, తెలంగాణ ప్రజలు 8 మంది ఎంపీలను గెలిపించారని దీంట్లో ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్న తెలంగాణ రాష్ట్రానికి ఏం లాభం లేకుండా పోయిందని ఆరోపించారు. బండి సంజయ్ రేవంత్ రెడ్డి పార్టీ కాంగ్రెస్ ప్రభుత్వం పై విమర్శలు చేయడమే తప్ప కేంద్రం నుండి వచ్చే నిధులను తెచ్చే ఆలోచన వారికి లేదని అన్నారు. బండి సంజయ్ కిషన్ రెడ్డిలు తెలంగాణ ప్రజలకు ఏం సమాధానం చెప్తారో చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రధానితో ఫైనాన్స్ మినిస్టర్ తో మాట్లాడి నిధులు తేవాలని డిమాండ్ చేశారు.



-ఎర్రబోలు రాజిరెడ్డి సిద్దిపేట జిల్లా యూత్ కాంగ్రెస్ సెక్రెటరీ..

## సిద్దిపేట నుండి హరీష్ రావు ని పంపియండి



-సిద్దిపేటలో మార్పుమొదలుఅయింది
-పి సి సి అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్
-పి సి సి అధ్యక్షుడు మహేష్ కుమార్ ని కలిసిన పూజల గోపికృష్ణ

మనప్రజాప్రతినిధి//హైదరబాద్:తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటి అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ గారిని హైదరాబాద్ లో మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించిన రాష్ట్ర యూత్ కాంగ్రెస్ నేత పూజల గోపికృష్ణ గారు మరియు సిద్దిపేట యూత్ కాంగ్రెస్ కమిటి సభ్యులు.ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ సిద్దిపేటలో మార్పు మొదలు వచ్చేంది అని సిద్దిపేట నుండి హరీష్ ని పంపియండి బాధ్యత మీ మీద ఉంది అని.త్వరలోనే సిద్దిపేట లో కాంగ్రెస్ జెండా ఏగురవేయడం ఖాయం అని అన్నారు. సిద్దిపేట అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం అవుతుంది అన్నారు. పార్టీలో కష్ట పడ్డ ప్రతి కార్యకర్తలు గుర్తింపు ఉంటుంది అని ఎవరూ ఆదర్యపడరాదు అని చెప్పారు.త్వరలోనే సిద్దిపేట కు వస్తా అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను గడప గడప కు తీసుకెళ్లి వివరించాలి అన్నారు.సిద్దిపేట లో హరీష్ రావు చేసిన అవినీతి అక్రమాలపై త్వరలోనే ప్రజలకు చూపిస్త అని.కె సి ఆర్ పని అయిపోయిందని అని మిగిలింది హరీష్.కె టి ఆర్ అని గుర్తు చేశారు.అందరూ ఏకతాటిపై ఉండి పని చేయాలి అని చెప్పారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ అధ్యక్షుడు వాహబ్.జిల్లా యుత్ కాంగ్రెస్ కార్యదర్శి పవన్.మండల అధ్యక్షుడు కరుణాకర్.జిల్లా యన్ యస్ యు ఐ వర్కింగ్ ప్రెసిడెంట్ రసోత్.అజ్మత్.పయ్యావుల సందీప్. సాయి ప్రతాప్.బబ్బు. అరవింద్.నరేష్.అసిఫ్.తదితరులు పాల్గొన్నారు.

## నల్లంపల్లి గ్రామంలో ఆత్మలింగ్గ మహారాజ్ 38వ వార్షిక మహోత్సవములు



అందోల్//మనప్రజాప్రతినిధి: సంగారెడ్డి జిల్లా అందోల్ నియోజకవర్గం రాయికోడ్ మండలం నల్లంపల్లి గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ ఆత్మలింగ మహారాజ్ గారి 38 వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించిన నల్లంపల్లి గ్రామ ప్రజలు మండలంలోని భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని భజన కీర్తనలతో భక్తి పరవశం తో పూజ కార్యక్రమం లు నిర్వహించి అన్నదానం కార్యక్రమం నిర్వహించారు అలాగే భక్తులు ప్రభాకర్ రెడ్డి,ప్రభాకర్ క్యాసరం వారు రేకుల షెడ్డు నిర్మాణం చేసారు ఈయొక్క కార్యక్రమం కు ముఖ్య అతిథిగా రైకోడ్ మండలం తాజా మాజీ యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రభాకర్, రాయిపల్లి కాశీ రవి పటేల్, మాందాపూర్ అనిల్ ముదిరాజ్,తదితరులు పాల్గొని మొక్కులు చెల్లించుకొని ఇలాంటి కార్యక్రమాలు ప్రతి సంవత్సరం చేయడం వల్ల గ్రామంలోని ప్రజలు ఆయురారోగ్యాలతో పాడి పంటలు బాగా ఉండాలని గ్రామ ప్రజలు మరియు భక్తులు మొక్కులు చెల్లించుకోవడం జరిగింది అలాగే అన్నదాన కార్యక్రమంలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు

## లక్షల డప్పులు వేల గొంతులు గోడ పత్రిక ఆవిష్కరణ



మనప్రజాప్రతినిధి//జహీరాబాద్: ఫిబ్రవరి 7న జరిగే లక్ష డప్పులు వేల గొంతులు మహా ప్రదర్శనలో భాగంగా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు అబ్రహం మాదిగ మహాజన సోషలిస్ట్ పార్టీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ కూడలి వద్ద గోడ పత్రిక ఆవిష్కరణ చేయడం జరిగింది.ఈ సందర్భంగా అబ్రహం మాదిగ మాట్లాడుతూ ఫిబ్రవరి 7న పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారు చేపట్టిన లక్ష డప్పులు వేల గొంతులు భారీ సాంస్కృతిక మహా ప్రదర్శన కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి జహీరాబాద్ నియోజకవర్గంలోని అన్ని మండల భాద్యులు మరియు కార్యవర్గం మాదిగ,మాదిగ ఉపకులాల ప్రజాస్వామిక వాదులు మనిషికో సంకన డప్పు సద్దిగట్టుకొని పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జహీరాబాద్ ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల పక్షాన పిలుపునివ్వడం జరిగింది.

దప్పుల దాతలు :- కె మానయ్య గౌడ్,నామకిరణ్ వైశ్య (నామ సుభద్రమ్మ ట్రస్ట్ ),ప్రవీణ్ కుమార్ లింగాయత్,బి ప్రకాష్ రితిన్స్ అకాడమీ డైరెక్టర్ , ఎం యిర్మీయా పాస్టర్స్ కాలనీ అధ్యక్షులు,అల్లూరి వంశీరాజ్ దిశా మెంబెర్, ,బెన్నీ లు...ఇట్టి కార్యక్రమంలో...రాం చందర MEF అధ్యక్షులు. ఉల్లాస్ మాదిగ జహీరాబాద్ ఇంచార్జి,నవీన్ మాదిగ జర్నలిస్ట్ ఫోరమ్ జిల్లా ప్రధాన కార్యదర్శి, జైరాజ్ మాదిగ మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు,ఎం రత్నం ఎంజేఫ్ జిల్లా నాయకులు,పద్మారావు %ఎంజూ% జిల్లా సహాయ కార్యదర్శి, కోహిర్, ఝరాసంగం, జహీరాబాద్ మండల అధ్యక్షులు,బి రవికుమార్, మైకల్,టీంకు, ఎమ్మార్పీఎస్ నాయకులు సుకుమార్, సుదీష్ కుమార్,శ్రీనివాస్, సునీల్, రాజు,సురేష్,రాజు జీవన్, నర్సింలు, ప్రవీణ్,దాస్,రాజేందర్,బబ్లు,బాబు, మొచ్చి సంఘం నాయకులు జనార్దన్,విల్సన్,రమేష్,మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## సిరినీటి స్కూల్లో ఘనంగా అన్యువల్ డే వేడుకలు

మనప్రజాప్రతినిధి//మేడ్చల్ కీసర నాగారం: మేడ్చల్ జిల్లా కీసర మండల్ నాగారం మున్సిపాలిటీ పరిధిలోని సెరినిటీ మోడల్ హై స్కూల్ రెండవ రోజు స్కూల్ అన్యువల్ డే కార్యక్రమం లో ముఖ్య అతిథిగా పాల్గొన్న మేడ్చల్ నియోజకవర్గం టిపిసిసి అధ్యక్షులు మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రష్ యాదవ్ మరియు,మేడ్చల్ జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరి వర్ధన్ రెడ్డి , నాగారం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి , అలాగే నాగారం మున్సిపాలిటీ మాజీ చైర్ పర్సన్ కౌకుట్ల చంద్ర రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ బండారి మల్లేష్ యాదవ్, మాజీ కౌన్సిలర్లు పాల్గొన్నారు.




## ఘనంగా వసంత పంచమి వేడుకలు

మనప్రజాప్రతినిధి//జహీరాబాద్:సంగారెడ్డి జహీరాబాద్ పట్టణంలోని శ్రీ సరస్వతి మందిరం లో వసంత పంచమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వ ం ం ది ర ం లో తెల్లవారురఝామున గణపతి పూజ, శ్రీ సూక్తం, అభిషేకం, విశేష పంచామృత అ బి, ేష కా న్ని నిర్వహించి సరస్వతి అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేశారు. తెల్లవారురఝామున సరస్వతి మందిరం ఎదుట అమ్మవారి పాటలను, భజనలతో నగర సంకీర్తన కార్యక్రమాన్ని నిర్వహించడం విశేషం. అమ్మవారి పుట్టిన రోజు సందర్బంగా పలువురు భక్తులు అమ్మవారి దర్శనం చేసుకున్నారు. వసంత పంచమి సందర్బంగా చిన్నారులతో అక్షరాబ్యాసాన్ని చేయించారు.



## శ్రీ శ్రీ శ్రీ మునీశ్వర స్వామి కి ప్రత్యేక పూజలు

మనప్రజాప్రతినిధి// శ్రీకాళహస్తి:శ్రీకాళహస్తి నియోజకవర్గం శ్రీకాళహస్తి పట్టణం పిచ్చటూరు రోడ్డు మార్గాన డిగ్రీ కాలేజ్ పక్కనే ఎన్నో సంవత్సరాలుగా శ్రీ శ్రీ శ్రీ మునేశ్వర స్వామి చెట్టు ఉండేది, భక్తులుఎప్పుడు ఓసారి పూజలు చేసుకునేవాళ్లు, నగర మోహన్ (మనం గ్యారేజ్) అనే భక్తుడు స్వామి ని ప్రతినిత్యం దర్శించుకునేవారు, ఆ భక్తుడు మనసులో ఏమనుకున్నా రో ఆ స్వామిని దీక్షతో ప్రారంభించి, తను, తన స్నేహితులతో దేవుని చుట్టూ ఒక ప్రహరీ గోడ కట్టి, చుట్టూ ఆవరణంలో ఫెన్సింగ్ లాగి ఒక దేవాలయంలో గా గుర్తింపు చేశారు. మరి ఆదివారం, సోమవారం రోజు అయితే చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని, స్వామివారిని దర్శించుకుని, స్వామివారిమొక్కలు తీర్చుకుంటారు.ఈ కార్యక్రమం అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమంచేస్తారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదివారం, సోమవారం స్వామివారికి భక్తులుప్రత్యేక పూజలు చేయడం చాలా సంతోషంగా ఉందని, వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని, స్వామివారిని దర్శించుకుని, నిష్టతో స్వామివారి కి మొక్కులు తీర్చుకుంటారుని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నగర మోహన్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## హిఫ్జ్ - ఎ-ఖురాన్ సర్టిఫికెట్ల ప్రదాన కార్యక్రమంలో

మనప్రజాప్రతినిధి//మేడ్చల్ :-మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్మేడ్చల్ జిల్లా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మేడిపల్లి ప్రశాంత్ నగర్ లో జామియ రియాజుల్ ఇస్లాం వార్షికోత్సవ సందర్భంగా నిర్వహించిన హిఫ్జ్ - ఎ-ఖురాన్ సర్టిఫికెట్ల ప్రధాన మహోత్సవ కా ర్య క్ర మ ం లో ట ి ప ి స ి స ి ఉపాధ్యక్షులు,మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ పాల్గొని వి ద్యా ర ్థు ల క ు స ర్టి ఫి కె ట్ల న ు అందజేశారు.పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ అమర్ సింగ్, మాజీ డిప్యూటీ మేయర్ శివకుమార్ గౌడ్, విద్యార్థుల మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పన్నాల శ్రీనివాస్ రెడ్డి, ఎండి మజార్ తదితరులు పాల్గొన్నారు



# కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజా వ్యతిరేక బడ్జెట్




సత్తుపల్లి//మనప్రజాప్రతినిధి: పార్లమెంట్లో ప్రవేశపెట్టిన ప్రజా వ్యతిరేక బడ్జెట్ అని బడ్జెట్ కేటాయింపులో రైతులకు పేదలకు కార్మికులకు అన్యాయం జరిగిందని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు జాజిరి, శ్రీనివాస్, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు కోలికపోగు సర్వేశ్వర రావు అన్నారు సత్తుపల్లి స్థానిక ప్రజా సంఘాల కార్యాలయం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి నిరసన తెలియజేసి బడ్జెట్ పత్రులు దగ్ధం చేయడం జరిగింది, అనంతరం వారు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా వ్యవసాయ కార్మికులు కు సమగ్ర శాసన చట్టం పార్లమెంటులో తీసుకురావాలని కోరారు గ్రామాల్లో వ్యవసాయ కార్మికులు ఆధారపడి ఉపాధి హామీ పథకానికి నిధులు కేటాయించడంలో మొండి చేయి చూపాలని అన్నారు ఉపాధి హామీ పని 100 రోజుల నుంచి 200 రోజులకు పెంచాలని పెంచాలన్నారు కూలీలకు కనీస వేతనం రోజువారి కూలీ 600 రూపాయలు ఇవ్వాలని అదనంగా నిధులు కేటాయించి బడ్జెట్లో ప్రతిపాదన చేయకపోవడం దురదృష్టకరమన్నారు, అదేవిధంగా బడ్జెట్లో కార్పొరేట్ శక్తులకు రాయితీలు ప్రతిపాదించారని అన్నారు పేదలకు ఇచ్చే సబ్సిడీలు ప్రాజెక్టులుకేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలమ్మ కార్పొరేట్ల పక్షాన నిలిచారు. సామాన్యులకు తాయిలాలు ఇచ్చినట్టే చేస్తూ, కార్పొరేట్ల ఆదాయాలు మరింత పెరిగే నిర్ణయాలు తీసుకున్నారు. మోడీ సర్కార్ గొప్పగా చెప్తున్న రూ.12 లక్షల వరకు ఆదాయపన్ను రాయితీ వెనుక కార్పొరేట్ల డిమాండ్లు ఉన్నాయి. పెరిగిన ద్రవ్యోల్బణం, నిత్యవసరవస్తువుల ధరలతో సామాన్య, దిగువ, ఎగువ మధ్య తరగతి ప్రజల కొనుగోలు శక్తి సన్నగిల్లింది. ఫలితంగా కార్పొరేట్ల ఆదాయాలు తగ్గాయి. దీనితో పై తరగతుల ప్రజలకు ఆర్థిక వెసులుబాటు కల్పించాలనే డిమాండ్లు పెరిగాయి. వారి ఆదాయాలు పెరిగితే కొనుగోలు శక్తి పెరిగి, తమ సంపద మరింత రెట్టింపు అవుతుందనేది కార్పొరేట్ల విశ్లేషణ. దీనికి ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కామన్మ్యాన్ ట్యాగ్లైన్ తగిలించి, కార్పొరేట్ల కోరికను తీర్చారు. ప్రభుత్వరంగ సంస్థల్లో వాటాలు అమ్మేందుకు డిజిన్వెస్ట్మెంట్ లక్ష్యాలను పెంచారు. బీమా ప్రీమియంలు భారీగా పెంచేసి, వాటిపై 18 శాతం జీఎస్టీ వసూలు చేస్తూ, ఆ రంగంలోకి వందశాతం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులకు అనుమతులు ఇచ్చేశారు. బీహార్, ఢిల్లీ ఎన్నికల నేపథ్యంలో సొమ్మును అక్కడే ఎక్కువగా కేటాయించారు. రాష్ట్రాల ఆర్థిక అసమానతలను పట్టించుకోలేదు. తాము, తమ మిత్రపక్షాలు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో అధిక నిధులు కేటాయించుకున్నారు. కాంగ్రెస్, వామపక్ష పాలిత రాష్ట్రాలపై చిన్నచూపు చూసారు. రైల్వే బడ్జెట్లోనూ ఇదే వివక్ష కనిపించింది. యావత్ బడ్జెట్లో ఎక్కడా తెలంగాణ పేరే లేకపోవడం మరో విశేషం. ఈ కార్యక్రమంలో వలి, కుమారస్వామి, వెంకటేశ్వరావు, నబి రామకృష్ణ, జిలాని, సైదా ,బడే మియా, భాస్కర్, రాము, జిలాని, కృష్ణ, మరియు తదితరులు పాల్గొన్నారు

# సిరిసిల్ల పట్టణంలో ఉచిత మెగా వైద్య శిబిరం





మనప్రజాప్రతినిధి//రాజన్నసిరిసిల్ల: సిరిసిల్ల పట్టణ కేంద్రంలోని 23 వ వార్డు లో బిజెపి నాయకులు వేముల సురేష్ ఆధ్వర్యంలో ఆదివారం రోజున ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించరు ఈ యొక్క కార్యక్రమానికి ప్రజల నుండి విశేష స్పందన లభించింది శిబిరంలో కపిల హాస్పిటల్ వారు తమ వైద్య సేవలు అందించారు ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బంది మరియు మురళి ఆనంద్ శశి నాగరాజు సతీష్ రవి సురేష్ సాగర్ తదితరులు పాల్గొన్నారు

# విశ్వబ్రాహ్మణ సంఘం ఎన్నిక



నేరేడుచర్ల//మన మనప్రజాప్రతినిధి: నేరేడుచర్ల, పాలకవీడు మండలం విశ్వబ్రాహ్మణ సంఘం ఎన్నికల నిర్వహించడం జరిగింది. ఆ సంఘం అధ్యక్షులుగా దేవులపల్లి జనార్ధన చారి, ప్రధాన కార్యదర్శిగా వజ్రాల లింగాచారి , కోశాధికారిగా మదూరి కృష్ణమాచారి ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. ఎలక్షన్ అధికారులు సురోజు సీతారాములు, ఆకారపు వెంకటేశ్వర్లు, తునికి పాటి జగన్నాధ చారి, కొత్తూరు వెంకటేశ్వర్లు, ఉరుమెళ్ళ రామ్మూర్తి, ఆధ్వర్యంలో ఎలక్షన్ నిర్వహించడం జరిగింది, అధ్యక్షుడిగా దేవులపల్లి జనార్ధన చారి ఒక్కరే నామినేషన్ వేయడం ఎలక్షన్ ఆఫీసర్లు ఎకగ్రీవంగా ఎంపిక చేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో మట్టపల్లి నిత్య అన్నదాన సత్రం అధ్యక్షుడు బొడ్డుపల్లి సుందరయ్య మాజీ అధ్యక్షులు దేవులపల్లి శంకరాచారి కార్పెంటర్ యూనియన్ అధ్యక్షుడు లంకెలపల్లి శంకరాచారి విశ్వబ్రాహ్మణ సంఘం సీనియర్ నాయకులు ఉద్దోజ పోతులూరి చారి, సురోజు వెంకటేశ్వర్లు శ్రీనివాసచారి, తంగేళ్లపల్లి మట్టా చారి నేమోజు శ్రీరాములు సురోజు బ్రహ్మచారి ఉపేంద్ర చారి, ఫాలోజు రామాచారి జానకి రామయ్య పవన్ శ్రీపాదపు శ్రీనివాస్ చారి సత్యనారాయణ చారి తదితరులు పాల్గొన్నారు

# ఆర్థిక ఇబ్బందులతో రైతు ఆత్మహత్య



మనప్రజాప్రతినిధి//కొండపాక మండల్: దుద్దెడ గ్రామానికి చెందిన బూరుగుల నర్సింలు వయస్సు 56 అనే రైతు అప్పుల బాధతో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడు బూర్గుల నర్సింలు కు దుద్దెడ గ్రామంలో మూడు ఎకరాల వ్యవసాయం ఉండగా వ్యవసాయంనిమిత్తం పొలం లో పలుమార్లు బోరు వేసినా నీరు రాకపోవడం, వేసిన పంటలు సరిగా పండకపోవడంతో అప్పుల పాలయ్యాడు. దీనికి తోడు కూతురు పెళ్లి కోసం మరింత అప్పు చేయాల్సి వచ్చింది. అప్పులు తీర్చడం కోసం కొంత భూమిని అమ్మినా అప్పులు తీర్చలేకపోయాడు . మిగిలిన భూమిలో పంటలు సరిగా పండక చాలానష్టపోయాడు, కుటుంబ పోషణ కోసం మళ్లీ అప్పులు చేయాల్సి వచ్చింది. దీంతో మనస్థాపానికి గురైన నర్సింలు జనవరి 31వ తేదీ శుక్రవారం రోజున సాయంత్రం తన వ్యవసాయ బావి వద్ద పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు . అది గమనించిన ఇరుగుపొరుగు రైతులు కుటుంబ సభ్యులకు తెలుపగా అతనిని సిద్దిపేటలోని ఓ ప్రైవేటు హాస్పిటల్ కు తరలించి చికిత్స చేయించారు. కాగా ఆదివారం మధ్యాహ్నం చికిత్స పొందుతూ నరసింహులు మృతి చెందాడు. మృతునికి భార్య రాధ, కొడుకులు నాగరాజు, నవీన్, కూతురు రేణుక ఉన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు త్రీటౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం సిద్దిపేట ప్రభుత్వ దవాఖానకు తరలించారు. అప్పుల బాధ తాలు లేక ఆత్మహత్య చేసుకున్న రైతు నరసింహుల కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# కంపెనీలకు లాభాలు చేకూర్చే బడ్జెట్



సత్తుపల్లి//మనప్రజాప్రతినిధి: నిన్న పార్లమెంట్లో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ ఈ దేశంలో రైతులు కార్మికులు పేదలను విస్మరించి కార్పోరేట్ సంస్థలకు ఊడిగం చేసే పద్ధతుల్లో బడ్జెట్ ప్రవేశపెట్టారని దీనివలన పేదలకు ఏమాత్రం లాభం లేదని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ విమర్శించారు. దేశంలో 60 శాతం పైగా వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్న రైతులకు ఈ బడ్జెట్ లో చేసింది శూన్యం అని అదేవిధంగా రైతు కూలీలకు ఈ బడ్జెట్ లో ఎలాంటి కేటాయింపులు జరగలేదని కనీసం ఉపాధి హామీ కూలీలకు కూడా ఈ బడ్జెట్ లో రూపాయి కూడా పెంచలేదని ఆయన విమర్శించారు.అదేవిధంగా ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ కంపెనీలకు అప్పగించే విధంగా ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మటానికి ఈ బడ్జెట్ లో మార్గం సుగమం చేసుకున్నారని ఆయన విమర్శించారు. బిజెపి ప్రధానమంత్రి తెలంగాణ రాష్ట్రానికి ఎలాంటి కేటాయింపులు లేకుండా రైల్వే కోచ్ ఫ్యాక్టరీ బయ్యారం ఉక్కు పై బడ్జెట్లోకేటాయింపుల్లో ఎలాంటి కేటాయింపులు జరగలేదని దండు విమర్శించారు రాష్ట్రంలో బిజెపికి ఎనిమిది మంది ఎంపీలు ఉన్నా ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నా తెలంగాణ రాష్ట్రానికి రూపాయి కూడా తేలేకపోయారని వారి అసమర్ధతకు బాధ్యత వహించి వారి వారి పదవులకు రాజీనామా చేయాలని దండు డిమాండ్ చేశారు. బిజెపి నాయకులు కేంద్ర మంత్రులు బడ్జెట్ పై వారి జబ్బులు వారే చరుచుకుంటూ దేశ ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా ఉత్తర కుమార ప్రగల్బాలు పలుకుతున్నారని ఆయన విమర్శించారు.

# వేలగొంతులు-లక్షడప్పులు ఎచలో ట్యాంక్ బండ్




-పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలపు మేరకు

మనప్రజాప్రతినిధి/మేడ్చల్ జవహర్ నగర్:మాట్ల క్రాంతి కుమార్ శ్రీను ఆధ్వర్యంలో ఈనెల 7న తలపెట్టిన వేయి గొంతులు-లక్ష డప్పులు కార్యక్రమాన్ని విజయవంతం చేయడం కోసం మన జవహర్ నగర్ లోని బి జె ఆర్ నగర్ అంబెద్కర్ విగ్రహం నుండి బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వరకు అంబెద్కర్ డప్పుకళాబృందం డప్పు దరువుల మినీ ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్,ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి వడ్డేపల్లి శివ కుమార్ , యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మాట్లా వినయ్ కుమార్ లు హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ యాదవ్ మాట్లాడుతూ... సుప్రీం కోర్టు తీర్పు వెలువడగానే అన్ని రాష్ట్రాల కంటే ముందు తెలంగాణ రాష్ట్ర శాసనసభలో ఏబిసిడి వర్గీకరణ కోసం చర్చ జరిగిన దమ్మున్న ముఖ్యమంత్రి గౌరవ శ్రీ రేవంత్ రెడ్డి గారిని అన్నారు. కాంగ్రెస్ పార్టీ మాదిగలకు అండగా ఉంటుందని వారు చేసే పోరాటానికి కాంగ్రెస్ పార్టీ సహకరిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చేరకు రమేష్ ముదిరాజ్ , జేరిపోతుల కుమార్ స్వామి, ఇల్లెందుల ప్రభాకర్, గొ ల్లూరు ఎల్లయ్య, బూర లక్ష్మణ్ గౌడ్. వాసర్ల కొండయ్య, మాయ కోటి శ్రీనివాస్ కురుమ, కే .రాజు యాదవ్,అందే శ్రీనివాస్, ఎండి అహ్మద్ పాషా, రవి తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# యాదగిరికి విప్లవ జోహార్లు



సత్తుపల్లి//మన ప్రజాప్రతినిధి: సిపిఐ ఎం ఎల్ మాస్ లైన్ (ప్రజాపంథా) సీనియర్ నాయకుడు, 40 సంవత్సరాల పాటు రాష్ట్ర కమిటీ సభ్యులుగా, నిజామాబాద్ జిల్లా కార్యదర్శిగా పనిచేసిన కామ్రేడ్ కర్నాటి యాదగిరి శనివారం సాయంకాలం అనారోగ్యంతో మరణించారు.ఆయనకు జోహార్లు అర్పిస్తున్నామని పార్టీ డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు గంటా శ్రీనివాసరావు, అమర్లపూడి శరత్ మండల కార్యదర్శి తాటి రాజు ఆదివారం తెలిపారు.అత్యంత త్యాగపూరిత జీవిత ఆయనది. 1969 లో సాంఘిక సంక్షేమ శాఖ లోఎల్ డీసీ గా ఉద్యోగం చేస్తూ , కామ్రేడ్ డీవీ కృష్ణ , దాసు ల స్ఫూర్తితో ఉద్యోగానికి రాజీనామా చేసి పార్టీ బాధ్యతలను స్వీకరంచారు. ఆనాటి నుంచి వెనుతిరిగి చూడలేదు. అనేక నిర్భందాలను, ఎమర్జెన్సీ కాలంలో రహస్య జీవితాన్ని ఎదుర్కొన్నారు. కామ్రేడ్ యాదగిరి అన్న ఎనిమిది పదుల వయసులో సైతం స్ఫూర్తితో కార్యక్రమాలలో పాల్గొన్నారు. 2022 వరకు ఆరోగ్యం సహకరించిన మేరకు కార్యక్రమాలలో, కామ్రేడ్ యాదగిరి అన్నది పాత నల్లగొండ జిల్లా సంస్థాన్ నారాయణ పూర్ మండలం. ఉద్యోగం రీత్యా, ఆ తరువాత ఉద్యమం రీత్యా నిజామాబాద్ లో స్థిరపడ్డారు. ఆయన సహచరి కామ్రేడ్ అనసూయక్క ఇటీవల 18 రోజుల క్రితం మరణించారు. ఆమె, ఆమె ఇద్దరు అమ్మాయిలు పి డి ఎస్ యు లో, పి ఓ డబ్ల్యూ లో మిలిటెంట్ గా పనిచేశారు, చేస్తున్నారు. కుమారుడు భాస్కరస్వామి సీల్సీ లో పనిచేస్తున్నాడు. వారి ఇద్దరు అల్లుళ్ళు ఉద్యమంలో భాగస్వాములు అయినవారే. ఆయన జీవితమంతా పార్టీకే దారపోసారు. కామ్రేడ్ కర్నాటి యాదగిరి అన్నకి సిపిఐ ఎం ఎల్ మాస్ లైన్ (ప్రజాపంథా) కమిటీ విప్లవజోహార్లు అర్పిస్తున్నది.




కామ్రేడ్ యాదగిరన్న కుటుంబ సభ్యులకు, సహచర కామ్రేడ్ లకు సంతాపాన్ని, సానుభూతిని తెలియచేస్తున్నది. ఆయన కళ్ళను లయన్స్ క్లబ్ వారికి అందించడం జరిగింది. శరీరాన్ని వైద్య విద్యార్థుల పరిశోధనల కోసం, నిజామాబాద్ ప్రభుత్వ మెడికల్ కాలేజీకి రేపు అప్పగిస్తారు. త్యాగాల తరపు యాదగిరి అన్నకి నివాళి అర్పించడం అంటే, ఆయన నమ్మిన విప్లవ, ప్రజాపంథా రాజకీయాలను ఎత్తిపట్టడమే.జోహార్ కామ్రేడ్ యాదగిరన్నకు కు విప్లవ జోహార్లు

# ప్రభుత్వ భూమి ఆక్రమణాయత్నం



- పిర్యాదు చేసినా అధికారుల చలనం కరువు

మనప్రజాప్రతినిధి//చెన్నూరు:చెన్నూరు మండలం సోమన్ పల్లి గ్రామ శివారులోని సర్వే నెం 306, 1267లో గల ప్రభుత్వ భూమిని ఆక్రమించేందుకు అక్రమార్కులు భారీ కుట్రకు తెరలేపారు. ప్రభుత్వ స్థలంలో అయినా పంట వేస్తే పంట కోతకు వచ్చేంతవరకూ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోరు అనే నిబంధనను ఆసరాగా చేసుకొని, పొన్నారం గ్రామానికి చెందిన పలువురు వ్యక్తులు వారి పొలాలను అనుకొని ఉన్న సోమన్ పల్లి గ్రామ ప్రభుత్వ స్థలాలపై కన్నేసి, గత వారం రోజులుగా చదును చేసి వరినాట్లు వేస్తుండగా, విషయం తెలుసుకున్న సోమన్ పల్లి గ్రామస్తులు ఆదివారం రోజున ప్రభుత్వ స్థలంలో దున్నుతున్న ట్రాక్టర్లను అడ్డుకొని, చెన్నూరు ఎమ్మార్వో మల్లిఖార్జున్ కు సమాచారం అందించగా అక్రమార్కులు ట్రాక్టర్లతో సహా జారుకున్నట్లు గ్రామస్తులు పేర్కొన్నారు. వారు తెలిపిన వివరాల ప్రకారం, సోమన్ పల్లి గ్రామ శివారు సర్వే నెం 306, 1267లో గల 119ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని చదునుచేసి గత 30ఏళ్లుగా సోమన్ పల్లి గ్రామానికి చెందిన దళితులంతా ఏకమై సాగు చేసుకుంటుండగా, అందులో కొంత భాగం అదే గ్రామానికి చెందిన కొందరు బడాబాబులు దళితులను దగా చేసి ఆక్రమించగా, దళితులు సాగు చేసుకుంటున్న దాదాపు 40ఎకరాల భూమిని అధికారులు పలు అభివృద్ధి పనులకు కేటాయించారు. పల్లె ప్రకృతి వనానికి కేటాయించిన 10ఎకరాల స్థలంలో ఏపుగా పెంచిన దాదాపు ఎనిమిది వేల మొక్కలను నరికి ఆక్రమించుకున్నా అధికారుల్లో చలనం లేకపోయిందని, సమీకృత గురుకుల వసతి భవనాల నిర్మాణం కోసం కేటాయించబడిన 25ఎకరాల స్థలంలో ఆరు నెలల క్రితమే చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్, ఎంపీ గడ్డం వంశీకృష్ణ చేతుల మీదుగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తో కలిసి భవన నిర్మాణానికి శంకుస్థాపన నిర్వహించబడగా, అట్టి స్థలాన్ని సైతం నేడు పొన్నారం గ్రామానికి చెందిన పలువురు వ్యక్తులు ఆక్రమించుకునే ప్రయత్నం చేస్తున్నా అధికారులు నిమ్మకు నీరెత్తనట్లు వ్యవహరిస్తుండడం పలు అనుమానాలకు తావిస్తున్నట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. చెన్నూరు తహసీల్దార్ కార్యాలయంలోనే అధికారులతో చనువుగా ఉండే ప్రయివేట్ వ్యక్తులు కొందరు వ్యక్తులు ఇట్టి భూమిని ఆక్రమించేందుకు కుట్ర పన్నుతున్నారని, తహసీల్దార్ తో పాటు జిల్లా కలెక్టర్ వరకూ తాము కాస్తులో ఉన్న భూములను గురించి విన్నవించినా వారు తమను పట్టించుకోవడం లేదని, ఇప్పటికైనా స్పందించి ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమిస్తున్న వారిపై చర్యలు తీసుకొని, అభివృద్ధి పనులకు కేటాయించిన 40ఎకరాల భూమి పోగా, మిగులు మరో 30ఎకరాల భూమిని సాగు చేసుకునేందుకు తమకు వెసులుబాటు కల్పించాలని సోమన్ పల్లి గ్రామ దళితులు అధికారులను కోరుతున్నారు.



**మమ్మల్ని అడ్డకొని అక్రమార్కులకు కొమ్ముకాస్తున్నరు,**

చిన్న మల్లయ్య, సోమన్ పల్లి గ్రామస్తుడు గత ముప్పై ఏళ్లుగా చదును చేసుకొని సాగు చేసుకుంటున్న తమను రెండేళ్లుగా అధికారులే సాగు చేసుకోనివ్వకుండా అడ్డుకొని, నేడు అగ్ర కులస్తులైన అక్రమార్కులకు ప్రభుత్వ అధికారులు కొమ్ముకాస్తున్నారు. వారు ప్రభుత్వ స్థలాలను ఆక్రమించే కుట్ర చేస్తున్నా చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారే తప్ప వారిని అడ్డుకునే ప్రయత్నం మాత్రం చేయడం లేదు. మాదిగ కులస్తులమైన మాపై జులుం ప్రదర్శిస్తూ, మా సాగును అడ్డుకుంటూ తమ కులస్తులపై వివక్ష చూపెడుతున్నారు. మా గోడును జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లినా ప్రయోజనం లేకుండా పోయింది. నేడు ప్రభుత్వ స్థలం ఆక్రమిస్తున్నా అధికారుల్లో చలనం కరువవుతుంది. ఇప్పటికైనా ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమిస్తున్న వారిపై చర్యలు తీసుకొని, తమ సాగులో ఉన్న భూములకు అధికారులు ఎలాంటి ఆటంకం లేకుండా చూడాలి.

# నేరేడుచర్ల హైస్కూల్లో రాష్ట్రస్థాయి పురుషుల కబడ్డీ పోటీలు ప్రారంభం



నేరేడుచర్ల))మనప్రజా ప్రతినిధి: రాష్ట్రస్థాయి సీనియర్ పురుషుల కబడ్డీ పోటీలను ఆదివారం నేరేడుచర్ల జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో కబడ్డీ అసోసియేషన్ మండల అధ్యక్షుడు నూకల సందీప్ రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న కబడ్డీ పోటీలను ఉమ్మడి నల్లగొండ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షుడు అల్లం ప్రభాకర్ రెడ్డి ప్రారంభించారు. ఈ కబడ్డీ పోటీలలో సూర్యాపేట జిల్లా జట్టుకు చెందిన సుమారు 50 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కబడ్డీ క్రీడాకారులకు నూకల సందీప్ రెడ్డి క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కబడ్డీ అసోసియేషన్ మండల కార్యదర్శి పంగ సైదులు, శెట్టి రామచంద్రరావు, నామ నరసింహారావు, శ్రీనివాస్ రెడ్డి, వెంకటరెడ్డి, అడహాక్ కమిటీ జిల్లా కన్వీనర్ కార్తయ్య, గజ్జల కోటేశ్వరరావు, ఇంజమూరి శ్రీకాంత్,ఎండి కలీం తదితరులు పాల్గొన్నారు.ఎంపికైన జిల్లా కబడ్డీ జట్టు రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలలో పాల్గొనే సూర్యాపేట జిల్లా పురుషుల సీనియర్ కబడ్డీ జట్టు ఎంపికైనట్లు అడహాక్ కమిటీ చైర్మన్, కన్వీనర్ ఆర్. భూలోకరావు, జి.కార్తయ్య, తెలిపారు. ఈనెల 4 నుండి 7వ తారీకు వరకు జరిగే 71వ అంతర్ జిల్లాల రాష్ట్రస్థాయి పురుషుల కబడ్డీ పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఎంపికైన క్రీడాకారులు బి. సతీష్, ఎస్. అనిల్, కె.సాయి, ఏ.నవీన్, బి. శ్రీకాంత్, బి.జానకి రాములు, బి.సైదులు, పి.కార్తీక్, టి. వినోద్, ఎం.జానీ, బి.మాధవరెడ్డి, కె.వీరస్వామి ఎంపికయ్యారు. ఈ క్రీడలకు కోచ్ సిహెచ్ వినయ్, మేనేజర్ గా కర్ణాకర్ వ్యవహరించారు.

# మహిళ భర్త ఆచూకీ




మనప్రజాప్రతినిధి//తిరుపతి జిల్లా:-తెలియక ఆవేదనతో ముని కాత్యాయని వివరాలు కి వెళితే ముని కాత్యాయని అను మహిళకు వివాహం జరిగి 13 సంవత్సరాలు అవుతుందని, గత నాలుగు సంవత్సరాలుగా తన భర్త ఆచూకీ కోసం వెతుకుతున్నానని తెలిపారు. ముని కాంత్యాయని కథనం ప్రకారం తన భర్త పాడేపల్లి జ్ఞానేంద్ర ను ప్రేమించి వివాహం చేసుకున్నాము. మాకు ఇద్దరూ పిల్లలు పెద్ద బాబు పేరు ముని లలిత్ ఆదిత్య, ముని లిఖిత్ అర్జున్ మా చిన్న బాబుకు పుట్టకతో చెవులు వినిపించకపోవడం మాట రాకపోవడం లోపంతోపుట్టాడు. (డెఫ్ అండ్ డం) ఆ లోపాన్ని చూపించి నన్ను అనుమానించి నా భర్తకు నాకు గొడవలు పెట్టి నేను పోలీస్ స్టేషన్ ని సంప్రదిస్తే అప్పటి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అయినటువంటి పాడేపల్లి లీలావతి ,లక్ష్మీనారాయణ మరొక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత అశోక్ రెడ్డి కలిసి కేసు కట్టనివ్వకుండా ఆపారు. మళ్లీ తిరిగి ఇంటికి వచ్చాక ఒక రోజు రాత్రి 11 గంటలకు సమయంలో నాపై ఇంటిపై దాడికి ప్రయత్నించి నా మెడకు తాడుతో గట్టిగా లాగడంతో నాకు స్పృహ కోల్పోయి పడిపోయాను. ఆ తర్వాత మా నాన్నగారు వారంతా నన్ను మా పుట్టింటికి తీసుకెళ్లారు. సరే ఇక్కడ నాకు కుదరదు అని నేను తిరుపతికి ఇల్లు మార్చుకున్నాను . మళ్లీ అశోక్ రెడ్డి అనే వ్యక్తితో రౌడీలను పంపించి నేను బాడుగకు ఉన్న ఇంటి మీద కూడా దాడి చేయించి నువ్వు ఎక్కడున్నా చంపేస్తామని బెదిరించారు. ఆ తర్వాత నేరుగా కోర్టు వారిని ఆశ్రయించగా కోర్టు బయటనే నన్ను అడ్డుకొని అక్కడి నుంచి మళ్లీ బెదిరించి పంపించేశారు. నువ్వు మళ్ళీ కోర్టును ఆశ్రయిస్తే నీ కుటుంబాన్ని చంపేస్తామని బెదిరిస్తూ ఉండేవారు. ఆ పది రోజుల తర్వాత నా భర్త కనపడకుండా పోయాడు. నా భర్త కనపడలేదు అని నేను పోలీస్ స్టేషన్ కు వెళ్లి కంప్లైంట్ ఇవ్వడానికి ప్రయత్నిస్తే అక్కడికి పాడేపల్లి లక్ష్మీనారాయణ, అశోక్ రెడ్డి, పాడేపల్లి లీలావతి వాళు పోలీస్ స్టేషన్ లో కూడా నా కంప్లైంటుని తీసుకోకుండా చేయడం జరిగింది. ఇప్పటికీ నాలుగు సంవత్సరాలు అవుతుంది నా భర్త బతికున్నాడో లేదో కూడా నాకు తెలియని పరిస్థితి. కనీసం ఎక్కడైనా నా భర్త ఆచూకీ కనుగొని నాకు నా పిల్లలకి దారి చూపగలరని తిరుపతి జిల్లా ఎస్పీ గారిని కలవాలని ప్రయత్నం చేస్తున్నాను. కనీసం పోలీసు వారు ఇకనైనా నామీద దయవుంచి నా భర్తని నా దరికి చేర్చగలరని తిరుపతి జిల్లా ఎస్పీ గారిని కోరి ప్రార్థిస్తున్నాను అని పాడేపల్లి కాత్యాయని ఒక ప్రకటనలో తెలియజేశారు.

# మహాసభ వాల్ పోస్టర్ ను ఆవిష్కరించిన ప్రభుత్వ విప్

మనప్రజాప్రతినిధి//సిరిసిల్లజిల్లా:తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం టి యు డబ్ల్యూ జె హెచ్ 143 మూడు జిల్లాల మహాసభను విజయవంతం చేయాలని రాష్ట్ర ఉపాధ్యక్షులు లాయక్ పాషా, వేములవాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మహమ్మద్ రఫీ లు పిలుపునిచ్చారు. ఈనెల 9న వేములవాడ పట్టణంలోని మహాదేవ్ కళ్యాణ మండపంలో మహాసభను నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా మహాసభకు సంబంధించిన వాల్ పోస్టర్ ను వేములవాడ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చేతులమీదుగా ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరీంనగర్, రాజన్న సిరిసిల్ల, జగిత్యాల జిల్లాలకు చెందిన జర్నలిస్టులు మహాసభకు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. మహాసభకు ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ హాజరవుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు తాహెర్ పాషా, రేగుల రాంప్రసాద్, కొలిపాక నర్సయ్య, తీగల మల్లికార్జున్, కనకారెడ్డి, పాశం భాస్కర్ రెడ్డి, జిల్లా రమేష్, కొత్వాల్ శ్రీనివాస్, మహమ్మద్ అజీమ్, కమలాకర్, షేక్ రియాజ్, దేవరాజు, బుర్ల సందీప్, ప్రదీప్, దుర్గం పరశురాం, అబ్బగోని రవీందర్, ప్రవీణ్, సయ్యద్ ఫహద్ పాషా, కోడం గంగాధర్, శ్రీకాంత్, ముషాహిద్, ఇమ్రాన్, షబ్బీర్, జునైద్, జబ్బర్,నాగరాజు, గంగాధర్, హరీష్ ,షోయబ్, బాలాజి శ్యామ్ ,లతోపాటు పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు పాల్గొన్నారు.




-టి యు డబ్ల్యూ జే హెచ్ 143 మహాసభ వాల్ పోస్టర్ ను ఆవిష్కరించిన ప్రభుత్వ విప్
-మూడు జిల్లాల మహాసభను విజయవంతం చేయండిలి

# వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎంపీపీ మాసుల శ్రీ నివాస్



మనప్రజాప్రతినిధి//మెదక్ జిల్లా:మెదక్ జిల్లా చేగుంట పట్టణ కేంద్రం లో గల సాయి బాలాజీ ఫంక్షన్ హాల్లో జరిగిన సాక్షి విలేఖరి నారిశెట్టి వీరేశం కూతురు శ్రీలత (స్నేహ)-శ్రీకాంత్ వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన చేగుంట ఎంపీపీ మాసుల శ్రీనివాస్.ఈ కార్యక్రమం లో చేగుంట మాజీ సర్పంచ్ శ్రీనివాస్,వేణు, మ్యకల రవి, నాగరాజు,దేవరాజు, మ్యకాల శ్రీను,మురళీ తదితరులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# రాష్ట్ర స్థాయి కబడ్డీ క్రీడలు ప్రారంభించిన పవన్ సాయి హాస్పిటల్ అధినేత డాక్టర్ ఆలేటి శ్రీనివాస్ గౌడ్...



ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక తుంగతుర్తి నియోజకవర్గం:యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగుడూర్ మండలం డి.రాపాక గ్రామంలో నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి కబడ్డీ క్రీడల్లో భాగంగా రెండో రోజు జరుగుతున్న పోటీలకు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభంభించిన పవన్ సాయి హాస్పిటల్ అధినేత డాక్టర్ ఆలేటి శ్రీనివాస్ గౌడ్ ఈ కార్యక్రమంలో క్రీడాకారులు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ప్రముఖ సంఘ సేవకుడు అయితే పరమ జ్యోతి



మనప్రజాప్రతినిధి//చేగుంట: మెదక్ జిల్లా చేగుంట మండల కేంద్రంలోని బాలాజీ ఫంక్షన్ హాల్ లో సాక్షి విలేకరి వీరేశం కూతురు వివాహ వేడుకల్లో పాల్గొన్న చేగుంట మాజీ ఎంపీటీసీ అయిత వెంకటలక్ష్మి రఘురాములు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.

ఈ కార్యక్రమంలో వేములపల్లి మాజీ వార్డ్ మెంబర్ బోయిన భూషణం, ప్రముఖ సంఘ సేవకులు అయితా పరంజ్యోతి, నాయకులు జిఒకటి రాజా గౌడ్, ఇబ్రహీంపూర్ మాజీ ఎంపిటిసి బెదిరబోయిన నాగభూషణం, ఎల్లం, తదితరులు పాల్గొన్నారు

# యడవెల్లి రంగశాయి రెడ్డి దశదిన కర్మకు హాజరై నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్

మనప్రజాప్రతినిధి//నిడమానూరు:నిడమానూరు మండలం, తుమ్మడం గ్రామం.. మాజీ ఎంపీపీ యడవెల్లి రంగశాయి రెడ్డి గారి దశదిన కర్మ కార్యక్రమానికి హాజరై వారి చిత్రపటానికి నివాళులర్పించిన నాగార్జునసాగర్ మాజీ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్ మాజీ రాష్ట్ర ఆప్కాబ్ చైర్మన్ యడవెల్లి విజేందర్ రెడ్డి ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు యడవెల్లి మహేందర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి పెద్దమాము యాదయ్య, మండల పార్టీ అధ్యక్షుడు పిడిగం నాగయ్య, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ మెరుగు రామలింగయ్య, షేక్ సలీం, సురభి రాంబాబు, కేశ శంకర్,నల్లబోతు వెంకటేశ్వర్లు,చాపల సైదులు, బొమ్ము శివ తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



# అడ్మిషన్లకై ప్రచారం




మనప్రజాప్రతినిధి//సిద్దిపేట: స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల సిద్దిపేట ప్రిన్సిపల్ డాక్టర్ జి జీవన్ కుమార్ ఆధ్వర్యంలో అధ్యాపక బంధం కళాశాల ప్రవేశాలపై పరిసర ప్రాంతాలలైన దుబ్బాక లచ్చ పేట రామక్కపేట నిరుదొడ్డి తోగుట్ట కొండపాక నంగునూరు చిన్నకోడురు మొదలైన వివిధ జూనియర్ కళాశాలలకు బృందాలుగా సందర్శించి విద్యార్థులను కలిసి కరపత్రాలను పంచుతూ కళాశాల అభ్యున్నతి గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జీవన్ కుమార్ మాట్లాడుతూ కళాశాలలో తో పాటు , అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో బోధించడం జరుగుతుందని వివరించారు. జిల్లాలోనే ఉన్న ఏకైక మహిళా కళాశాల మాత్రమే కాకుండా జ సర్టిఫికెట్ లో 100% ఉత్తీర్ణత సాధించడం, ఉన్నత చదువు ఉపాధి శిక్షణ అభివృద్ధి కోసం వివిధ ఉపాధి శిక్షణ సంస్థలతో పరస్పర సహకార ఒప్పందాలు, మహిళలకు హాస్టల్ వసతి తోపాటు స్కాలర్షిప్ సౌకర్యం, వివిధ స్వచ్ఛంద సంస్థల ద్వారా ఆర్థిక మరియు నైపుణ్య చేయూత వంటి ప్రత్యేకతలను ఉపయోగించుకుని గతంలో వివిధ ఉద్యోగాలు పొందడం, ఎన్ సి సి ఎన్ఎస్-ఎస్ ద్వారా ఢిల్లీ పరేడ్ లో పాల్గొనడం జరిగిందని , స్మార్ట్ క్లాస్ రూమ్ ప్రొజెక్టర్ వంటి అధునాతన సౌకర్యాలతో బోధన చేయడం, %జు% లైబ్రరీ వంటి సదుపాయాలు ఉన్నాయని, వాటిని ఉపయోగించుకొని ఉజ్వల భవిష్యత్తును కు బాటలు వేసుకోవడానికి విద్యార్థులు ఈ కళాశాలలో ప్రవేశం పొందాలని సూచించారు.

# వరంగల్ 28డివిజన్ లో రోడ్ల మరమ్మతులు



వరంగల్//మనప్రజాప్రతినిధి:వరంగల్ పట్టణం 28వ డివిజన్లోని రామన్నపేట,ఆంధ్రాబాలిక కాలేజీ లైన్ లోని రోడ్లు మరమ్మత్తులు జరుగుతున్న నేపథ్యంలో వాహనదారులకు ఇబ్బంది కలగకుండా ట్రాఫిక్ సిబ్బంది రూట్ ని మళ్ళించారు . కావున ప్రజలు సహకరించవలెనుగా కోరుకున్నారు. గత 20 ఏళ్ల క్రితం వేసిన రోడ్లను గుంటలుగా మారి వాహనదారులు ఇబ్బంది పడుతున్న తరుణంలో మేయర్ గుండు సుధారాణి ఆధ్వర్యంలో ఈ రోడ్లు మరమ్మతులు జరుగుచున్నవి. ప్రజలు ఇబ్బందులు తెలుసుకొని ప్రభుత్వం ఏర్పడిన కొద్దీ కాలంలోనే మరమ్మత్తులు జరుపుచున్నందుకు 28వ, 29 వ డివిజన్లోని ప్రజలు మేయర్, కార్పొరేటర్ కు ధన్యవాదాలు తెలుపుకున్నారు.

# మాజీ ఉపసర్పంచ్ కేశమోని సురేందర్ కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్



మనప్రజాప్రతినిధి//గుర్రంపోడ్:గుర్రంపోడ్ మండలం, ఎల్లమోని గూడెం గ్రామం.. బిఆర్ఎస్ మాజీ ఉపసర్పంచ్ కేశమోని సురేందర్ గారి తండ్రి యాదయ్య ఇటీవల అనారోగ్యం కారణంగా మరణించడం వలన వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించిన లినాగార్జునసాగర్ మాజీ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్ మండల పార్టీ అధ్యక్షులు నాగులవంచ తిరుపతిరావు,బిఆర్ఎస్ నాయకులు కేసాని వెంకటరెడ్డి, మేకల వెంకట్ రెడ్డి, కామల్ల రాములు, వాకిటి చక్రవర్తి, సింగం ప్రవీణ్,షేక్ సిరాజ్, మేడి లింగయ్య, వాకిటి చంద్రయ్య, కూర బాలరాజ్, వడిత్య తానేష్,కటికం రామచంద్రం,నాగేశ్వర్ రావు, ఇంపాముల రామారావు,యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ కార్యకర్తను పరామర్శించిన మాజీ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్



మనప్రజాప్రతినిధి//గుర్రంపోడ్:గుర్రంపోడ్ మండలం, ఎల్లమోని గూడెం గ్రామం..బిఆర్ఎస్ కార్యకర్త ఊర అంజయ్య ఇటీవల ప్రమాదవ శాత్తు కాలు విరగడం వలన వారి నివాసానికి వెళ్లి పరామర్శించిన నాగార్జునసాగర్ మాజీ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్ మండల పార్టీ అధ్యక్షులు నాగులవంచ తిరుపతిరావు,అధికార ప్రతినిధి సింగం ప్రవీణ్, బిఆర్ఎస్ నాయకులు కేసాని వెంకటరెడ్డి, మేకల వెంకట్ రెడ్డి, కామల్ల రాములు, వాకిటి చక్రవర్తి ,షేక్ సిరాజ్, మేడి లింగయ్య, వాకిటి చంద్రయ్య, కూర బాలరాజ్, వడిత్య తానేష్,కటికం రామచంద్రం,నాగేశ్వర్ రావు, ఇంపాముల రామారావు,యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రెస్ మీట్

# మాజీ ఎమ్మెల్యే నోముల భగత్



మనప్రజాప్రతినిధి//నాగార్జునసాగర్:నాగార్జునసాగర్ నియోజకవర్గ గుర్రంపోడు మండల కేంద్రం.. బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ శ్రేణులతో కలిసి ప్రెస్ మీట్ నిర్వహించిన నాగార్జునసాగర్ మాజీ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్ బిఆర్ఎస్ సమయంలో ప్రతి ఒక్క రైతుకు రైతుబంధు ద్వారా ఎకరాకు 10,000 రూపాయల ఆర్థిక సాయం అందించిన ఘనత కేసీఆర్ కాంగ్రెస్ పాలకుల రాజ్యంలో ఎన్నికల్లో ఇచ్చిన మాట 15,000 వేలు ఎకరాకు రైతు భరోసా అమలు చేస్తామన్న కాంగ్రెస్ ఇప్పుడు కేవలం 12,000వేలు ఎకరాకు కానీ మాట మార్చింది నియోజకవర్గం లో మండలానికి ఒక గ్రామం చొప్పున అని అది కూడా కాంగ్రెస్ సర్పంచ్ ఉన్న గ్రామాలకు మాత్రమే ఎంచుకోవడం దారుణం ఎక్కువ మంది రైతులు ఉన్న గ్రామాన్ని ఎంపిక చేయకుండా తక్కువ మంది



ఉన్న గ్రామాలకు రైతులకు మాత్రమే అమలు చేస్తామని చెప్పడం చాలా దుర్మార్గం చాలా సిగ్గు చేటు ఎన్నికల్లో మాయ మాటలు చెప్పి ప్రజలను మభ్యపెటట్టి రైతుబంధు ఇప్పుడు తీసుకుంటే 10,000 కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినంక తీసుకుంటే 15,000అని చెప్పిన రేవంత్ రెడ్డి అధికారం లోకి వచ్చిన తరువాత ఎన్నికల్లో ఇచ్చిన మాటను మరిచి రైతులను మోసం చేసి ఎకరాకు 12 వేలు అని ఊసరవెల్లిలా మాట మార్చిన రేవంత్ రెడ్డి రైతు భరోసా పథకం ద్వారా ఎకరాకు 12,000 ప్రతి ఒక్క రైతుకు గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఇస్తామని చెప్పి మార్చి 31 అని మాట మార్చిన కాంగ్రెస్ సర్కార్ రేవంత్ రెడ్డి రైతులకు, ప్రజలకు చేసిన మోసానికి స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారు.ఈ కార్యక్రమం లో మండల బిఆర్ఎస్ నాయకులు మరియు వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు..

# ధైర్యం చెప్పిన రడం కిరణ్ కుమార్ రావు



**-మనమ్మ కుటుంబాన్ని పరామర్శించి ధైర్యాన్ని కల్పించి కాంగ్రెస్ పార్టీ మీకు అండగా ఉంటుంది**

**-సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రడం కిరణ్ కుమార్ రావు**



మనప్రజాప్రతినిధి//సిద్దిపేట:బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రడం కిరణ్ కుమార్ రావు ఇటీవల అనారోగ్య కారణంతో రాజు గారి తల్లి మనమ్మ మరణించిగా వారి కుటుంబ సభ్యులను ఆదివారం పరామర్శించారు వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు మనోధర్యం ఉండాలని మీ కుటుంబానికి అండగా ఉంటామని ధైర్యం చెప్పారు కాంగ్రెస్ పార్టీ మీ అండగా ఉంటుంది